


# అసూయ

**యేసయ్య ప్రశస్తమైన నామమునకు మహిమ కలుగును గాక!**

**మూల వాక్యము:మత్తయి 27:18** పిలాతు - నేనెవనిని విడుదల చేయవలెనని మీరుకోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అని వారిని అడిగెను. **ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని** అతడు ఎరిగి యుండెను.

**ఓర్వలేనితనము, ఎదుటి వారి అభివృద్ధి చెందుతుంటే చూడలేని లక్షణాన్ని అసూయ అన్ని చెప్పవచ్చు. తనకు లేని సంతోషము ఎదుటి వారు కలిగి ఉన్న, తాను చేయలేనిది ఎదుటి వారు చేస్తున్న, తాను పొందలేనిది ఎదుటి వారు పొందుకున్నా అది ఉద్యోగము, విజయము,సంపద etc....**

## *అసూయ ఎవరికి? ఎందుకు?*

1. **ఆది 37:11 యాకోబు చిన్న కుమారుడైన యోసేపు నందు మిగతా కుమారులు అసూయ పడిరి. అతని సహోదరులు అతని యందు అసూయపడిరి.** అయితే అతని తండ్రి ఆ మాట జ్ఞాపకముంచుకొనెను.

**తమ్ముడిపై అన్నలు అసూయ పడటానికి కారణం :**

**ఆది 37:3 మరియు యోసేపు ఇశ్రాయేలు వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు గనుక తన కుమారులందరికంటె ఎక్కు వగా అతని ప్రేమించి అతనికొరకు విచిత్రమైన నిలువు టంగీ కుట్టించెను. తండ్రి మిక్కిలిగా ప్రేమించి చిన్న కుమారుని కొరకు విచిత్ర వస్త్రము కుట్టించెను.**

**ఆది 37:5-11** యోసేపు ఒక కల కని తన సహోదరులతో అది తెలియచెప్పగా వారు అతనిమీద మరి పగపట్టిరి. అతడు వారినిచూచినేను కనిన యీ కలను మీరు దయచేసి వినుడి.అదేమనగా మనము చేనిలో పనలు కట్టుచుంటిమి; నా పన లేచినిలుచుండగా మీ పనలు నా పనను చుట్టుకొని నా పనకు సాష్టాంగపడెనని చెప్పెను. అందుకతని సహోదరులు నీవు నిశ్చయముగా మమ్మును ఏలెదవా? మామీద నీవు అధి కారి వగుదువా అని అతనితో చెప్పి, **అతని కలలనుబట్టియు అతని మాటలనుబట్టియు అతనిమీద మరింత పగపట్టిరి.** అతడింకొక కల కని తన సహోదరులకు తెలియచేసిఇదిగో నేను మరియొక కలకంటిని అందులో సూర్య చంద్రులును పదకొండు నక్షత్రములును నాకు సాష్టాంగ పడెనని చెప్పెను.అతడు తన తండ్రితోను తన సహోదరుల తోను అది తెలియచెప్పినప్పుడు అతని తండ్రి అత నితో నీవు కనిన యీ కల యేమిటి? నేను నీ తల్లియు నీ సహోదరులును నిశ్చయముగా వచ్చి నీకు **అతని సహోదరులు అతని యందు అసూయపడిరి.** అయితే అతని తండ్రి ఆ మాట జ్ఞాపకముంచుకొనెను. **అన్నలను గుర్చిన చెడు సమాచారమును తండ్రి యొద్దకు తెచ్చుచుండెను.**

2. **ఆది 30:1 రాహేలు తాను యాకోబునకు పిల్లలు కనకపోవుట చూచి తన అక్కయందు అసూయపడి** యాకోబుతో నాకు గర్భఫలము నిమ్ము; లేనియెడల నేను చచ్చెదననెను. **అక్కపై చెల్లెలు అసూయపడుట**




3. **కీర్తన 106:16** **ఇశ్రాయేలీయులు దేవుడు తమకు ఏర్పాటు చేసిన యాజకులు, నాయకుల యందు అసూయ పడిరి.వారు తమ దండు పాళెములో మోషేయందును యెహోవాకు ప్రతిష్ఠితుడైన అహరోనునందును అసూయపడిరి. మోషే ఆహరోనులపై ఇశ్రాయేలియులు అసూయపడుట**
4. **ఆది 26:14** **దేవుడు ఇస్సాకును ఎంతలా ఆశీర్వదించాడంటే ఫిలిష్తీయులు అసూయపడేటంత.** అతనికి గొఱ్ఱల ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహమును కలిగినందున **ఫిలిష్తీయులు అతనియందు అసూయపడిరి. ఇస్సాకుపై ఫిలిష్తీయులు అసూయపడుట**
5. **ప్రసంగి 9:6** **చనిపోయిన వారు మాత్రమే అసూయపడరు, అందుకే ప్రతి ఒక్కరికి *నూతన జన్మ అనుభవం అవసరం*.వారిక ప్రేమింపరు, పగపెట్టుకొనరు, అసూయపడరు,** సూర్యుని క్రింద జరుగు వాటిలో దేనియందును వారికిక నెప్పటికిని వంతు లేదు.

***ఆత్మ సంబంధమైన అసూయ ఉండకూడదు :***

- **ఆత్మ సంబధమైన అసూయ ఉండకూడదు :**

  **కొరింథీయులకు 3:3** **మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచుకొనువారు కారా?**

- **ఆత్మ సంబధులు, వివాదమునకు, అసూయకు,అతిశయమునకు లోబడే వారు కాదు :**

  **గలతీయులకు 5:26** ఒకరినొకరము వివాదమునకు రేపకయు, **ఒకరి యందొకరము అసూయపడకయు వృథాగా అతిశయపడకయు ఉందము.**

- **కొంత మంది అసూయతో సువార్త ప్రకటిస్తూ ఉంటారు :**

  **ఫిలిప్పీయులకు 1:15** **కొందరు అసూయచేతను కలహబుద్ధిచేతను, మరికొందరు మంచిబుద్ధి చేతను క్రీస్తును ప్రకటించుచున్నారు.**
  **వాక్యం దానిని చెడ్డ బుద్ధి అని చెబుతుంది.**

***జాగ్రత్తలు:***

- **తర్కములు,వాగ్వాదముల వలన అసూయ వస్తుంది :**

  **1 తిమోతి 6:4** వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా **అసూయ కలహము దూషణలు దురనుమానములును,** చెడిపోయిన మనస్సుకలిగి సత్యహీనులై దైవభక్తి లాభసాధనమనుకొను మనుష్యుల వ్యర్థవివాదములును కలుగుచున్నవి.

- **ఆవిశ్వాసులుగా ఉన్నపుడు అసూయ లో మనం కాలం గడిపాము :**

  **తీతుకు 3:3** ఎందుకనగా మనము కూడ మునుపు అవివేకులమును అవిధేయులమును మోసపోయిన వారమును నానావిధములైన దురాశలకును భోగములకును దాసులమునైయుండి **దుష్టత్వము నందును అసూయ యందును కాలము గడుపుచు,** అసహ్యులమై యొకని నొకడు ద్వేషించుచు ఉంటిమి గాని

- **అసూయ మానాలి :**

  **1 పేతురు 2:2** సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, **అసూయను, సమస్త దూషణ మాటలను మాని,** క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి.

- **అసూయ వలన ప్రతిఫలము మరణము :**

  **యోబు 5:2** దౌర్భాగ్యమును గూర్చి యేడ్చుట వలన మూఢులు నశించెదరు **బుద్ధిలేని వారు అసూయవలన చచ్చెదరు.**

**ముగింపు:** **1తిమోతి 6:7-8** మనమీలోకము లోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొని పోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమై యుండి వాటితో తృప్తిపొందియుందము.

**అతిగా ఆశించటం వల్ల అసూయ, అసూయ వలన ద్వేషం, మత్సరం వస్తాయి. తృప్తి కలిగి బ్రదకడానికి ఈ lent కాలం శ్రేష్టం. ఫిలిప్పి 4:12 లో పౌలు దీనస్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న స్థితిలో ఉండ నెరుగుదును; ప్రతివిషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చు కొనియున్నాను అని చెప్పాడు. అంటే పౌలు నేర్చుకున్నాడు.**

**మరి మనం ఎప్పుడు నేర్చుకుందాం...**